# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 09-01-2026** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. విశాఖపట్టణంలో జరిగే "లైట్ హౌస్ ఫెస్టివల్ ను కేంద్రమంత్రి శర్బానంద సోనోవాల్ ఈ సాయంత్రం ప్రారంభిస్తారు**

**2. ప్రకృతి ఆధారిత పండుగలకు సంక్రాంతి చిహ్నంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**

**3. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమ ప్రధాన ఆధారమని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు.**

**4. అద్దె బస్సు యజమానుల సమస్యలకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.**

==========================

సముద్ర వారసత్వాన్ని ప్రోత్సహించడం, లైట్ హౌస్ పర్యాటకాన్ని విస్తరించడం, తీర ప్రాంత ప్రజలను భాగస్వామ్యులను చేయడం లక్ష్యంగా విశాఖపట్టణంలో ఈరోజు నుంచి "లైట్ హౌస్ ఫెస్టివలు ప్రారంభం కానుంది. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లోని ఎంజీఎం పార్కులో రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను కేంద్రమంత్రి శర్బానంద సోనోవాల్ ఈ సాయంత్రం ప్రారంభిస్తారు విశాఖలో లైట్ హౌస్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని విశాఖ జిల్లా యంత్రాంగం తెలిపింది.

-------------------------

ప్రకృతి ఆధారిత పండుగలకు సంక్రాంతి చిహ్నంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో "పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం" పేరుతో నిర్వహించిన సంక్రాంతి సంబరాలను ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రకృతికి, భూమికి కృతజ్ఞతలు తెలిపే పండుగ సంక్రాంత్రి అని తెలిపారు. భవిష్యత్ తరాలకు తెలుగు సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఇటువంటి ఉత్సవాలు ఉపయోగపడతాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 27 సెకన్లు

-------------------------

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమ ప్రధాన ఆధారమని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. కేరళలోని కోళికోడ్ లో నిర్వహిస్తున్న "సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్క్లేవ్ 2026 " కార్యక్రమంలో మంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత, గ్రామీణ జీవనోపాధి, పోషకార భద్రతకు పాడి పరిశ్రమ ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ విధానాలతో ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

---------------------------

రైతుల సహకారంతోనే అమరావతి నిర్మాణం సాధ్యమవుతుందని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం పెదమద్దూరులో భూ సమీకరణ ప్రక్రియను మంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అంగీకార పత్రాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మద్దూరు గ్రామంలో మొదటి రోజే 313 ఎకరాల భూమిని రైతుల నుంచి సమీకరించామని తెలిపారు.

వాయిస్ 28 సెకన్లు

---------------------------

దేశానికి కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధిలో జాప్యానికి కారణమయ్యే సమస్యలను పరిష్కరించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Pro-Active Governance and Timely Implementation – ప్రగతి సమావేశాలు దోహదపడ్డాయి. ఇందులో భాగంగా ప్రగతి యంత్రాంగం కింద సమీక్షంచబడిన విద్యుత్ రంగ ప్రాజెక్టుల గురించి ఈ రోజు తెలుసుకుందాం.

భూసేకరణ, పరిపాలనా అనుమతులు, సాంకేతిక, నియంత్రణ వంటి అంశాలు విద్యుత్ రంగంలో ప్రాజెక్టుల జాప్యానికి కారణమవుతాయి. ప్రగతి సమావేశాల ద్వారా 10.53 లక్షల కోట్ల రూపాయల విలువైన 237 విద్యుత్ ప్రాజెక్టులను వివిధ స్థాయిలలో సమీక్షంచి ప్రారంభించారు. ప్రధానమంత్రి స్థాయిలో, 4.12 లక్షల కోట్ల రూపాయలతో మొత్తం 53 విద్యుత్ ప్రాజెక్టులను సమీక్షంచగా వీటిలో 43 ప్రాజెక్టులు ప్రారంభమైయ్యాయి. మిగిలినవి ప్రారంభ దశలో ఉన్నాయి.పలు విభాగాల మధ్య జాప్యాలను తగ్గించడానికి, విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ప్రగతి సమావేశం దోహదపడింది. ప్రగతి జోక్యం తరువాత గతంలో నిలిచిపోయిన అనేక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు ప్రారంభమైయ్యాయి. దీని ఫలితంగా మెరుగైన విద్యుత్ లభ్యత సాధ్యమైంది.

---------------------------

తిరుమలలో 7.83 లక్షల మంది భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు కల్పించామని తిరుమల తిరుపతి దేవస్థానం – టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు వెల్లడించారు . తిరుమలలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రణాళిక ప్రకారం క్యూలైన్ నిర్వహణ చేయడం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు వైకుంఠద్వార దర్శనం కల్పించగలిగామన్నారు. గతేడాది కంటే 27శాతం అదనంగా భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశామని బి.ఆర్.నాయుడు తెలియజేస్తూ,

వాయిస్ 26 సెకన్లు

---------------------------

ప్రజా రవాణా వ్యవస్థపై ప్రభావం పడకుండా, అద్దె బస్సు యజమానుల సమస్యలకు పరిష్కారం చూపేందుకు

చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అద్దె బస్సు యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను అద్దె బస్సుల సంఘాల ప్రతినిధులు నిన్న మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు అద్దె బస్సుల్లో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సరిపడా బస్సులు లేకపోవడం వల్ల ప్రయాణికుల మధ్య వివాదాలు, సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతున్న విషయాలను వారు మంత్రికి వివరించారు. దీనిపై రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ, ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉచిత ప్రయాణం అమలులో ఏర్పడే సమస్యలను సమీక్షంచి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

---------------------------

తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు వేదికగా రేపటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సూళ్లూరుపేట అటవీ విభాగం డివిజనల్ అధికారి ఈ. హారిక తెలిపారు. శీతాకాలంలో విదేశీ వలస పక్షులు పెద్ద సంఖ్యలో సరస్సుకు చేరుకుంటాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. పులికాట్ సరస్సు, నేలపట్టు పక్ష సంరక్షణా కేంద్రంతో పాటు మరో ఐదు ప్రాంతాల్లో సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆమె తెలియజేస్తూ,

వాయిస్ 28 సెకన్లు

---------------------------

దేశాభివృద్ధికి విదేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులు అందజేస్తున్న సేవలను స్మరించుకోవడం కోసం ఈ రోజు ప్రవాస భారతీయ దివస్ నిర్వహిస్తున్నారు. 1915వ సంవత్సరం జనవరి 9వ తేదీన మహాత్మాగాంధీ దక్షణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2003వ సంవత్సరం నుండి ప్రతిఏటా ఇదే రోజున ఈ కార్యక్రమం జరుగుతోంది. ప్రవాస భారతీయులతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, ఆర్థికంగా, సామాజికంగా భారత దేశాభివృద్ధిలో వారు గణనీయంగా పాలు పంచుకునేలా చేయడం ప్రవాస భారతీయ దివస్ నిర్వహణలోని ముఖ్యోద్దేశం.

---------------------------

గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో సంక్రాంతి ముగ్గుల పోటీలను మంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈసందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రతి ఏటా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పురుషులు, మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

====================